జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 7 జూలై 2025
పేజీలు : 10



# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్




సోషల్ మీడియాలో రీల్స్ కి అలవాటు పడి, అక్రమంగా గంజాయి విక్రయిస్తూ,గంజాయి తాగుటకు బానిసలై రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనాలకి పాల్పడుతున్న ఇద్దరు మైనర్ బాలురు, ఒక నిందితుడు వారికి సహకరిస్తున్న ఒక మహిళని నార్కట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.కేసుకు సంబంధిన వివరాలను జిల్లా

## సాగర్ ఆయకట్టులో ఎదురుచూపులు..

# సాగుకు సిద్ధమైన రైతాంగం..!



నాగార్జునసాగర్ ఆయకట్టులో రైతాంగం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. వానాకాలం పంటల సాగుకు రైతాంగం సిద్ధమయ్యారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాజెక్టులన్ని నిండుకుండలా.. మారాయి. సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. 885 అడుగుల నీటి సామర్థ్యంకు గాను ప్రస్తుతం 879.30 అడుగులకు నీరుచేరింది. ఇది ఇలా ఉంటే  శ్రీశైలం ప్రాజెక్టుకు లక్ష 76 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువన ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయిలో నిండడంతో మరికొద్ది రోజులపాటు శ్రీశైలం కు వరద నీరు కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67వేల 740 వేల క్యూసెక్కుల దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590అడుగులు 312.0450 టీఎంసీలులకు గాను ప్రస్తుతం నీటి మట్టం 527 అడుగులు162.3490టిఎంసిలు నీరు నిల్వ ఉన్నది.

# మిర్యాలగూడఅభివృద్ధిలో.. జర్నలిస్టులు భాగస్వామ్యం కావాలి..!




నాకు రాజకీయాలు తెలియవు..సేవ చేయడమే తెలుసు..!
తప్పు చేస్తే నిలదీయండి..గౌరవం పెరిగేలా జర్నలిస్టులు పనిచేయండి.
ఆలస్యం కావచ్చు కానీ.. అభివృద్ధి ఖాయం..
ఎమ్మెల్యే బిఎల్ఆర్

## అసంపూర్తిగా రోడ్డును

# వదిలేసిన కాంట్రాక్టర్

మునగాల మండల కేంద్రం నుండి గణపవరం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర 10 కోట్ల రూపాయలతో మొదలుపెట్టిన రోడ్డు మధ్యలోనే ఆపివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గణపవరం గ్రామం దగ్గర బ్రిడ్జికి ఇరువైపులా కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేయడంతో అటువైపుగా వెళ్లే బాటసారులు కంకర రోడ్డు పై నుండి వెళ్లడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ దగ్గర వదిలేయడంతో వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి చెరువు మాదిరి మారడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆ నీటిలో నుండి పాఠశాలకు పోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు.



# లేబర్ కోడ్ లతో కార్మికులను వంచిస్తే బీజేపీకి పతనం తప్పదు

ఐఎఫ్టియు

సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ జనార్ధన్

**ఆలేరు, జులై 06(ప్రజా జ్యోతి):** కార్మిక, కర్షక వర్గాలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లతో వంచిస్తే బిజెపికి పతనం తప్పదని ఐఎఫ్టి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ జనార్ధన్ అన్నారు. దేశంలో అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లకు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జులై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, విదేశీ విధానాలను అమలు చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తోంది. కార్మిక వర్గాన్ని చట్టబద్ధంగా దోచుకునే విధంగా రూపొందించిన ఈ నాలుగు లేబర్ కోడ్‌లు, 50 కోట్లకు పైగా ఉన్న కార్మికులను బానిసలుగా మారుస్తాయి. కార్మిక చట్టాలు, హక్కులు లేకుండా చేసే ప్రయత్నమే దీనివెనుక ఉన్నది అని విమర్శించారు. ఈ కోడ్‌లను రద్దు చేయించాలని, మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా శక్తివంతమైన సమ్మె





నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు, హమాలీలు, ఆటో మరియు మోటార్ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, బీడి, చేనేత కార్మికులు పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పద్మశ్రీ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు మాట్లాడుతూ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న కార్మికులు, స్కీమ్ వర్కర్లు, కేజీబీవీ, ఆశా, అంగన్వాడీ, హాస్టల్, కాలేజీ కార్మికులు మొదలైన వారు సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కల్లెపు చంద్రయ్య, కొంగర సాయిరాం, పంజాల మురళి, కుర్రి మార్కండేయ, దార భాస్కర్, ఊరడి రామ చంద్రు, ఒరుగంటి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

ఎస్సై అనిల్ రెడ్డి



**కోదాడ రూరల్ జులై 06 (ప్రజా జ్యోతి):-** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోదాడ మండల ఎస్సై అనిల్ రెడ్డి సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని , విద్యార్థి దశలోనే చైతన్య వంతులై ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని,సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త పడాలని అన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఓటిపి, ఏటీఎం కార్డ్ వివరాలు మరియు పిన్ నెంబర్ ఇతర సమాచారం ఇవ్వద్దన్నారు.

## మిర్యాలగూడఅభివృద్ధిలో.. జర్నలిస్ట్ లు భాగస్వామ్యం కావాలి..!



నాకు రాజకీయాలు తెలియవు..సేవ చేయడమే తెలుసు..!

తప్పు చేస్తే నిలదీయండి..గౌరవం పెరిగేలా జర్నలిస్టులు పనిచేయండి.

ఆలస్యం కావచ్చు కానీ.. అభివృద్ధి ఖాయం..

ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జులై 06,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ అభివృద్ధిలో జర్నలిస్టులూ భాగస్వాములు కావాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్). మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యు జేఎఫ్) నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికిముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా తాను చేసిన సామాజిక సేవను ప్రజలకు చేరువ చేయడం తోపాటు కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకుపోవడం లో జర్నలిస్టుల పాత్ర బృహత్తరమైన దన్నారు. తనకు రాజకీయాలు తెలియవంటూ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారని, నిజంగానే తనకు రాజకీయాలు తెలియవని, తనది రాజకీయకుటుంబం కాదని అన్నారు.తనకు ప్రజలకు సేవ చేయడమే తెలుసునని, అభివృద్ధి కోసమే తాను పనిచేస్తానని తెలిపారు. పరిపాలనలో తాను తప్పు చేసినా, అవినీతికి పాల్పడినా నిలదీయండన్నారు. అలాంటి స్వేచ్ఛ తన వద్ద ఉందన్నారు. సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఇప్పుడిప్పుడే తాను రాజకీయాలు నేర్చుకుంటున్నానని, ఆలస్యం కావచ్చునేమో కానీ మిర్యాలగూడ



అభివృద్ధి చేయడం పక్కా అని ఘంటాపదంగా తెలిపారు. ఈ అభివృద్ధిలో జర్నలిస్టులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని కోరారు. జర్నలిస్టులకు తాను నిరంతరం అండగా ఉంటానని భరోసా కల్పించారు.గత పాలకుల లాగా మాయ మాటలు చెప్పనని కచ్చితంగా హామీ ఇస్తే చేసి తీరుతానని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని మండలాలలో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేలా త్వరలోనే ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, టిడబ్ల్యుజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుండెపురి వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా అమీదుద్దీన్, జిల్లా అధ్యక్షుడు అయూబ్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, నజీముద్దీన్, కందుల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం.



**నడిగూడెం, జులై 6, (ప్రజా జ్యోతి:** నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రామ పురం ఫీడర్ పరిధిలో గల 11 కె.వి లైన్ నందు మర్మతులు చేపడుతున్న కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు రామా పురం ఏక్లాస్ ఖాన్ పేట, తండా, తెల్లబెల్లి గ్రామలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి కే సైదయ్య ఆదివారం తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం.




**హాలియా,జూలై6(ప్రజా జ్యోతి) :** పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు.ఆదివారం హాలియాలో లయన్స్ క్లబ్,ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత చెవి ముక్కుగొంతు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. వైద్య శిబిరానికి సహకరించిన ఆదిత్య హాస్పిటల్ ఎండి రవీందర్ రెడ్డిని, డాక్టర్ కర్ర రవీందర్ రెడ్డిని అభినందించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో హాలియా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, కార్యదర్శి సక్రూ నాయక్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు నులక వెంకట్ రెడ్డి, పేలపూడి బాలకృష్ణ, తరి రాము, రామాంజి రెడ్డి, కృష్ణయ్య, పోలా వెంకటేశ్వర్లు మంచుకొండ శ్రీనివాస్, సంతోష్, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల రక్షణకు జూలై 9 సమ్మెను జయప్రదం చేయండి

బోలగాని జయరాములు

సమావేశంలో మాట్లాడుతున్న బోలాగని జయరాములు



**ఆలేరు, జులై 06(ప్రజా జ్యోతి):**నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతోంది. ఎన్నో పోరాటాల ద్వారా సంపాదించిన కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం ద్వారా కార్మికులను బ్రిటిష్ పాలనలాటి బానిసలుగా మారుస్తోంది అని విమర్శించారు. ఈ చట్టాల వల్ల కార్మికులు సంఘాలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛను కోల్పోతారు. కార్మిక శక్తిని దోపిడీ చేసేందుకు కార్పొరేట్ శక్తులు మోడీ ప్రభుత్వాన్ని అడ్డంగా ఉపయోగించు కుంటున్నాయి. చికాగో అమరవీరుల త్యాగాలతో సాధించిన 8 వ్యక్తం చేశారు. దేశంలోని కార్మికులు, ఉద్యోగులు, హమాలీలు, వ్యవసాయ కార్మికులు, గీత కార్మికులు, వృత్తిదారులు కలిసి జూలై 9న సార్వత్రిక సమ్మెలో పాల్గొని కేంద్రానికి గట్టిగా హెచ్చరిక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మోరీగాడి రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు దూపటి వెంకటేష్, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు ఆలేటి అనిల్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కెమిడి ఉప్పలయ్య, ఐఎఫ్‌టీయూ (న్యూ) జిల్లా నాయకులు పంగ రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు, రైతు సంఘం నాయకులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్, ప్రీమియం కంపెనీ సీఐటీయూ అధ్యక్షులు చెక్క రమేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వడ్డేమాన్ బాలరాజు, నల్ల మాస తులసయ్య, చెక్క పరశురాములు, డివైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్, గొడుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి దేవస్థానం నందు ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



**చండూరు జూలై 6 (ప్రజా జ్యోతి)** చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో కమిషనర్ దేవదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం శ్రీ రామలింగేశ్వర స్వామి తుమ్మలపల్లి దేవస్థానం నందు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దేవాలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు చేసి, ఘనంగా పూజలు నిర్వహించారు. తదుపరి దేవాలయ ప్రాంగణం నందు రావి చెట్టు, మర్రిచెట్టు, వేప చెట్టు, కానుగ చెట్లు, ఖర్జూర చెట్ల మొక్కలను నాటారు. వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ స్వామివారి ప్రసాదమును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ధర్మకర్తలు బోయపల్లి రాములు, జిల్లా నరసింహ, కురుపాటి వెంకటమ్మ, ముత్తయ్య, ఆలయ కార్యనిర్వ అధికారి అంబటి నాగిరెడ్డి, మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, చండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కురుపాటి శేఖర్, గుండ్రెడ్డి సంజీవరెడ్డి, గుండ్రెడ్డి సురేందర్ రెడ్డి, కురుపాటి సుదర్శన్, కురుపాటి నాగరాజు, భూతరాజు లింగయ్య, నాంపల్లి వెంకటేష్, ఆలయ అర్చకులు కారువంగ శంకర్ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి





: ఎమ్మెల్యే బిర్ల అయిలయ్య

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆలేర్ పట్టణంలో ఉదయం మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో పర్యటించి, ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద చేపట్టిన ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్ల నిర్మాణంలో పురోగతి ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి" అని సూచించారు. ఇంకా పనులు ప్రారంభించని లబ్ధిదారులు కూడా ఆలస్యం చేయకుండా తక్షణమే నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, అధికారులు కూడా వారికి సహకరించాలని అన్నారు. ఇది ప్రజల గృహ కలను సాకారం చేసే అరుదైన అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై అధికారులను ఆదేశించి తగిన పరిష్కారాలను సూచించారు. పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. బ్రిడ్జి పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ పి. జ్యోతి, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి వ్యాప్తంగా ఘనంగా మోహరం వేడుకలు

మొహరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

జూలూర్ పీర్లషెడ్డు నిర్మాణంకై ఎమ్మెల్యే కుంభం 50వేల సాయం





**భూదాన్ పోచంపల్లి, జులై 06 (ప్రజాజ్యోతి)** మండల పట్టణ వ్యాప్తంగా మోహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జూలూరు గ్రామంలో ఆదివారం మోహరం పండుగను పురస్కరించుకొని పీర్లకోటంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు వారికి దట్టి కట్టి, శాలవాలతో ఘనంగా సన్మానించారు. లాల్ సాబ్ సైదాబాద్, పీర్లకు పువ్వులమాలలు వేశారు. అలాగే పీర్లషెడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య చింతల శ్రీశైలం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి నరసింహ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట్ల లాలయ్య యాదవ్ సుర్వి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాముకుంట్ల దయాకర్ నాయకులు వెంకటేష్ బాబు బాలకృష్ణ ముస్లిం సోదరులు చాంద్ పాషా నజీర్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేస్తే సమాజానికి మేలు జరుగుతుంది

నేరాలు, అక్రమాల గుర్తింపులో విలేకరుల పాత్ర గణనీయం.
అంకితభావంతో పనిచేసే అధికారులను వెలుగులోకి తీసుకురావాలి.
మిర్యాలగూడ జర్నలిస్టుల పనితీరు నాకు ఉత్తేజం ఇచ్చింది.
డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, జూలై 06,(ప్రజాజ్యోతి):** జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేస్తే సమాజానికి మేలు జరుగుతుందని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ నియోజక వర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి హాజరై మాట్లాడా రు. సమాజంలో మారు మూలన జరిగే అన్యాయా లను అక్రమాలను వెలికి తీసి నిజాన్ని నిగ్గు తేల్చడంలో విలేకరుల పాత్ర ఎంతో ఉందన్నారు.అధికారులకు కానీ నాయకులకు గానీ మీడియా ద్వారా వచ్చే గుర్తింపు ఎంతో విలువైంద న్నారు.నేరాల నియంత్రణ లో జర్నలిస్టుల పాత్ర గణనీయమన్నారు. తమతోపాటు 24 గంటలు అవినీతి అక్రమాలపై నిఘా ఉంచుతూ కలాలతో, గళాలతో వెలుగులోకి తీసుకొస్తున్నారన్నారు. జర్నలిజం క్లిష్టతరమైన వృత్తి అయినప్పటికీ ఆ వృత్తిలో నలుగుతూ కూడా నిబద్ధతతో పనిచేసే ప్రతి జర్నలిస్టుకి గుర్తింపు ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువయ్యారంటూ పలువురుమా ట్లాడుతున్నారని ఇంత పెద్ద వ్యవస్థలో అక్రమాలను గుర్తించడంలో వెలుగులోకి తేవడంలో పోలీస్ శాఖకు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. తాను అనేక చోట్ల పనిచేసినప్పటికీ మిర్యాలగూడలో జర్నలిస్టుల పనితీరు తనకు ఉత్తేజం కలిగించిందన్నారు. జీవితాంతం మిర్యాలగూడ గుర్తుండిపోతుందన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్







గంజాయితో విక్రయిస్తూ దొంగతనాలు
నిందితుల నుండి 2 కేజీల గంజాయి,17 తులాల బంగారం 79 తులాల వెండి, ద్విచక్రవాహనం స్వాధీనం

**నార్కట్ పల్లి 06(ప్రజా జ్యోతి)బీ** సోషల్ మీడియాలో రీల్స్ కి అలవాటు పడి, అక్రమంగా గంజాయి విక్రయిస్తూ,గంజాయి తాగుటకు బానిసలై రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనాలకి పాల్పడుతున్న ఇద్దరు మైనర్ బాలురు, ఒక నిందితుడు వారికి సహకరిస్తున్న ఒక మహిళని నార్కట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.కేసుకు సంబంధిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా మరియు ఆస్తి సంబందిత నేరాలను అరికట్టుటలో జూన్ 30న తన ఇంటిలో దొంగతనం జరిగిందనీ గాలి యాదయ్య ఇచ్చిన పిర్యాదుమెరకు కేసు నమోదు చేసుకున్న నార్కట్ పోలీసులు జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నార్కట్ పల్లి సిఐ కైగూరి నాగరాజు ఆధ్వర్యం లో ఎస్ఐ డి.క్రాంతి కుమార్ సిబ్బందితో పలు బృంధాలు గా ఏర్పడి గాలిస్తున్న సమయం లో జులై 6 ఆదివారం తెల్లవారు జామున 5గం.లకు నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల రెడ్డయ్య ఫ్యాక్టరీ ప్రక్కన వెంచర్ లో నలుగురు వ్యక్తులు నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయి అమ్మడం కొరకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్ళి నిందితులు నాగోల్ హైదరాబాద్ చెందిన బాజపల్లి జోసెఫ్,ఎరిక్ విల్సన్, ఇద్దరు మైనర్ లను పట్టుబడి చేసి వారిని విచారించగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని 2కేజీల గంజాయిని కొనుగోలు చేసి గంజాయి తాగే వారికి నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని అమ్మాలని ప్రయత్నిస్తున్నారని నేరం అంగీకరించారు.వారి అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి నిందితుల నుండి 17 తులాల బంగారం, 79తులాల వెండి, 2కిలోల గంజాయి, దిచక్ర వాహనం స్వాధీనం చేసుకుని వారిపై పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పర్చడం జరుగుతుందని తెలిపారు. బోస్, మాలిక్ అనే నిందితులు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని పట్టుకుంటామని తెలిపారు.ఈ కేసుని చేధించిన డిఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కట్పల్లి సీఐ కే నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై డి క్రాంతి కుమార్, సిబ్బంది ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాము, సత్యనారాయణ, హరి ప్రసాద్, శివశంకర్, తిరుమల్, శ్రీకృష్ణ, మహేష్ లను ఎస్పీ అభినందించారు.

## రైతులెవరు ఆందోళన చెందవద్దు
## యధావిధిగా యూరియా అమ్మకాలు

ఆందోళనకు కారకులైన డీలర్లపై కఠిన చర్యలు
జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**కోదాడ టౌన్, జూలై 6(ప్రజా జ్యోతి):** జిల్లాలో వానకాలం రైతులు సాగు చేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని డీలర్లు యధావిధిగా యూరియా అమ్మకాలు జరుపుతారని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఫెర్టిలైజర్ షాపు యజమానులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారని నేటి నుండి యధావిధిగా యూరియా అమ్మకాలు జరుగుతాయన్నారు. రైతులు ఇప్పుడే వరి సాగు, విత్తనాలు వేస్తున్నారని యూరియా వేసే సమయం రాలేదని ముందస్తుగా యూరియాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ సీజన్లో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు సకాలంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందెందుకు కారకులైన వారిపై,యూరియాను బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఒక్క యూరియా బస్తా అమ్మితే 30 రూపాయలు లాస్ వస్తున్నందున తాము యూరియా సరఫరా చేసే కంపెనీల పై ఒత్తిడి తెచ్చేందుకే తమ అసోసియేషన్ నాయకులు అంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశామని రైతులను కానీ ప్రభుత్వాన్ని కానీ ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదన్నారు. తాము తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించు కుంటున్నామన్నారు. నేటి నుంచి యధావిధిగా యూరియా అమ్మకాలు కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు రజని, రాజు, ఫెర్టిలైజర్ డీలర్స్ ఉపాధ్యక్షులు జూలకంటి రామిరెడ్డి, డీలర్ రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కోదాడ టౌన్, జూలై 6 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలో అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుకున్న 2000–2001 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణం లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చాలా ఏండ్ల తర్వాత పాఠశాల పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆనాటి తీపి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ప్రస్తుతం ఎవరెవరు ఏ ఏ వృత్తిలో స్థిరపడ్డారో తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు.

# జర్నలిస్టుల హక్కులను పాలకులు కాపాడాలి





**జిల్లా అధ్యక్షుడు అయూబ్**

**విజయవంతంగా ముగిసిన టిడబ్ల్యూజేఎఫ్ జనరల్ బాడీ సమావేశం**

**మిర్యాలగూడ, జులై 06,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడని యోజవర్గంలో జర్నలిస్టులో ఎదు ర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ కోరారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఐఎంఏ భవనంలో జరిగిన టి డబ్ల్యూ జేఎఫ్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ జర్నలిజం ఒక బాధ్యత అని, సామాజిక సేవ అని చెప్పారు. నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం అహర్నిశలు జర్నలిస్టులు చేస్తున్నారని అలాంటి జర్నలిస్టుల సమస్యలుపరిష్కరించడంలో పాలకుల విఫలమ య్యారని ఆరోపించారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షతను విడనాడాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు,ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలి స్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50శాతం ఫీజు రాయితీకల్పించాలని దీనికి ఎమ్మెల్యే, అధికారు లు సహకరించాలని కోరారు. అదేవిధంగా అనారోగ్యాలుఏర్పడినప్పుడు జర్నలిస్టుల కుటుం బాలకు వైద్య సేవలో రాయితీలు కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం మిర్యాల గూడలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే, అధికారులు ముందుకు రావడం హర్షనీయమన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమా లు చేయాలని పిలుపుని చ్చారు. సంఘాల కతీతం గా జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని కోరారు. జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం మని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గూడపురి వెంకన్న అన్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా రంగం పై ప్రజల్లో అపోహలు ఉన్నాయని కానీ వాస్తవంగా దానికి భిన్నంగా జర్నలిస్టులు జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే గొప్పగా జర్నలిస్టులు ఉంటారని కానీ వారి కుటుంబాలు దయనీయమైన స్థితిని గడుపుతున్నారని చెప్పారు. నిత్యం ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాల పై దృష్టిపెట్టే జర్నలిస్టుల సంక్షేమం కోసం పాలకులుసహకారం అందించాలని కోరారు. కడుపులో ఎన్నో బాధలు ఉన్నప్పటికీ వార్త సేకరించడంలో వాటిని మర్చిపోయి ప్రజలను చైతన్య పరచడము కోసమే జర్నలిస్టులు ఆరాటపడుతుంటారని చెప్పారు. యాజమాన్యాల ఒత్తిడి లను ఎదుర్కొని ఎన్నో ఆటుపోట్లతో జర్నలిస్టు వృత్తిని కొనసాగిస్తుంటారని అలాంటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పాలకులు అధికారు లు చొరవ చూపాలన్నా రు.జర్నలిస్టుల కోసం పోరాడేది టీడబ్ల్యూజెఎఫ్ మాత్రమే పోరాటం చేస్తుం దని దానికి జర్నలిస్టులు అండగా నిలవాలని ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదొద్దీన్ అన్నారు. ఫెడరేషన్ ఏర్పాటు చేసిన అటువంటి ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మండలం నుంచి రాష్ట్ర రాజధాని వరకు అనేక ఉద్యమాలు జరిపారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల ఐక్యత కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కృషి చేస్తుందని నేషనల్ కౌన్సిల్ సభ్యులు గుండా మహేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ అనేక ఉద్యమాలు చేసిందని జర్నలిస్టులందరూ ఫెడరేషన్ కు అండగా నిలిచి బలోపేతం చేయాలని కోరారు. నియోజవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సేవలు మరువలేనిది :- మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు నిత్యం విధి నిర్వహణ చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనిదని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. గ్రామస్థాయి నుండి అనేక సమస్యలను పత్రికల ద్వారా వెలుగులకు తెచ్చి వాటి పరిష్కారం కోసం జర్నలిస్టులు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో సూచనలు సలహాలు అందించారని గుర్తు చేశారు. జర్నలిస్టులతో ఎంతోకాలంగా తనకు స్నేహబంధం ఉందని తెలిపారు. ఒకే వేదికపై ఇంత మంది జర్నలిస్టులు పాలు పంచుకోవడం హర్షణీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే,డి.ఎస్.పి లకు శాలువ, పూల బొకేలతో సన్మానించారు. జానపద కళాకారుడు కొండలు తన పాటలతో సమావేశాన్ని ఊర్రుత లుగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వాడపల్లి రమేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్, ఫెడరేషన్ నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, సీనియర్ జర్నలిస్టు ఇలియాస్, ఆయా మండలాల బాధ్యులు నాగయ్య, కొండలు, పుల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కాతోజు నాగాచారి, కిషోర్, రాంప్రసాద్, ఉప్పుతల మహేష్, బంటు శ్రీను, అరుణ్, నాగరాజు, నాగేందర్, నక్క శ్రీను, ఉమర్ ,చంద్ర శేఖర్, వసీం, సతీష్, బి సురేష్, నరసింహ, మచ్చ శ్రీను, సైదులు, నాగేందర్, రాము తదితరులు పాల్గొన్నారు. ఉత్సహభరతంగా సాగిన సమావేశం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మిర్యాలగూడ నియోజవర్గ స్థాయి నియోజవర్గ సమావేశం ఆదివారం ఉత్సవభరతగా సాగింది. ఈ సమావేశానికి సుమారు 100 మది జర్నలిస్టులు హాజరు అయ్యారు. ముందుగా ముఖ్యఅతిథిలైన ఎమ్మెల్యే డిఎస్పి లకు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలిచారు. సభ అనంతరం ఎమ్మెల్యే డీఎస్పీలకు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందిన గూడపురి వెంకన్నకు ఎమ్మెల్యే, డి.ఎస్.పి ఘనంగా సత్కరించారు. సీనియర్ జర్నలిస్టులకు ఖాజా హామీదుద్దీన్, వాడపల్లి రమేష్, జిల్లా అధ్యక్షులు అయూబ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మహేష్, నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శులు మంద సైదులు, జయరాజులకు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలుకు, కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్ కు జర్నలిస్టులు సన్మానించారు. అందరికీ మెమెంటో అందజేశారు.

## పంది తిరపయ్యకు పితృవియోగం



**కోదాడ టౌన్, జూలై 6 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పంది తిరపయ్య తండ్రి పంది గురవయ్య (76,) అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందారు. కాగా వారి మృతి పట్ల అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు గురవయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి పంది తిరపయ్య, పంది కళ్యాణ్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో ప్రథమ స్థానం




**హాలియా,జూలై6(ప్రజా జ్యోతి) :** హనుమకొండలో రెండు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.పవన్ కుమార్ ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.జూలై 5,6 తేదీలలో వరంగల్ జిల్లా హనుమకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 600 మీటర్ల రన్నింగ్ విభాగంలో ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్ కుమార్ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి పవన్ కుమార్ ను పిఈటి ఆవుల చంద్రశేఖర్ లను కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## కక్కిరేణి వెంకటేశ్వర్లు దశదినకర్మలో పాల్గొన్న మీలా మహదేవ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 06(ప్రజాజ్యోతి) :సూర్యాపేట** జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్ తండ్రి కక్కిరేణి వెంకటేశ్వర్లు దశదినకర్మ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్, సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరి వెంట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, గోపారపు రాజు, కొండ్ల కృష్ణ,బచ్చు పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం నాయకులు కక్కిరేణి చంద్రమోహన్, కర్నాటి నాగేశ్వరరావు, బొమ్మిడి సురేందర్ ,కర్నాటి కృష్ణ, మహంకాళి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# హసన్ హుస్సేన్ బలి దానాన్ని స్మరిస్తూ కత్తులతో తమ ఎదను బాదుకుంటూ రక్తాన్ని చిందిస్తూ శియా ముస్లిం ల మాతం ప్రదర్శన





**భువనగిరి, జులై 6 (ప్రజాజ్యోతి)** మొహర్రం సందర్భంగా ఆశురా 10వ రోజున,భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మాతం ప్రదర్శన చేపట్టారు.ముహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాం హస్సన్ హుస్సేన్,బలిదానాన్ని స్మరిస్తూ మాతం ప్రదర్శన పట్టణంలో,భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.జంఖానా గూడెం లోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లా,బీబీ కా ఆలం ఆశూర్ ఖానా వరకు,మాతం ప్రదర్శన కొనసాగింది.అదే విధంగా,రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చౌరస్తాలోని కర్బలా మైదానం, మాతం ప్రదర్శన మొదలై జలీల్ పూర, సమద్ చౌరస్తా,ఖాజి మహేల్లా నుండి,దర్గా కమాన్ వద్ద ఉన్న ఖాసీం దూల పీర్ల చావడి వరకు వరకు కొనసాగింది. మాతం ప్రదర్శన లో పిల్లలు పెద్దలు,వృద్ధులు అనే తేడా లేకుండ,నోహ లను పఠిస్తు షియా,ముస్లిం లు కత్తులతో ఎదను బాదు కుంటూ, ఇమామ్ హసన్ హుస్సేన్, బలిదానాన్ని స్మరిస్తూ రక్తం చిందించారు.షియా ముస్లిం షియఅసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి లు సయ్యద్ రజా హుస్సేన్,సయ్యద్ కల్బె హుస్సేన్ మాట్లాడుతూ, కర్బలాలో యుద్ధం జరిగే సమయం లో దొంగచాటుగా నమ్మించి మోసం చేసి మొహమ్మద్ ప్రవక్త ను మరియు,ఆయన మనవళ్ళు హసన్ హుస్సేన్ ను అలాగే,వారి మొత్తం కుటుంబ సభ్యులను ఇస్లాం వ్యాప్తి చేసే తరుణంలో హతమార్చారని అన్నారు. నేడు ప్రపంచం లో ఇస్లాం మతం సజీవంగా ఉండటానికి ప్రదానం గా, మొహమ్మద్ ప్రవక్త కుటుంబికులే కారణమని అన్నారు.వారు చేసిన బలి దానాల వల్లనే ఈరోజు ప్రపంచం అంత ఇస్లాం వ్యాప్తి చెందిందని,అటువంటి మహెూన్నతమైన వారిని చంపడం తొ వారి బలి దానాలను స్మరిస్తూ, మేము మాతం ప్రదర్శన నిర్వ హిస్తామని అన్నారు.పోలీస్ బందోబస్త్ కల్పించిన అధికారులకు మరియు పారిశుధ్య పనులు నిర్వహించి లైటింగ్ ఏర్పాట్లు చేసిన మున్సిపల్ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో శియా అసోసియేషన్ ప్రతినిధులు లాయక్ అలి,తఖీ హుస్సేన్ హైదర్ అలి,అస్గర్ అహ్మద్ సజ్జాద్ హుస్సేన్,ఆఘా మహేది అద్నాన్,అవన్ అలందార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భువనగిరి పట్టణ సీఐ రమేష్ పాల్గొని పీర్ల కొట్టం వద్ద పూల చాదర్ దట్టిను సమర్పించారు.

# మీనా కాలేజ్ ఆగడాలపై చర్యలు తీసుకోవాలి



**మిర్యాలగూడ,జూలై 06,(ప్రజాజ్యోతి):–** విద్యార్థినీలను నానా ఇబ్బందులు పెడుతున్న మీనా కాలేజ్(ఇన్స్టిట్యూట్ సైన్స్ అండ్ టెక్నాలజీ) యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాలేజీని మూసివేయాలనీ దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి లు కోరారు. స్థానిక ఐఎంఎ భవనంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మీనా ఇంజనీరింగ్ కాలేజ్ అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీళ్ళకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థినులను రకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, మహబూబ్నగర్ జిల్లా, అడ్డాకల్ మండలం, రాచాల గ్రామానికి చెందిన మబ్బు చందన, తండ్రి మన్యమయ్య దగ్గరికి మీనా కాలేజీ ఆస్మా టీం వెళ్లి వీరిని బాగా మోటివేషన్ చేసి వీరికి మాయ మాటలు చెప్పి, బాండు రాయించి ఇచ్చారన్నారు, ఇప్పుడు ఆ విద్యార్థినికి ఇంజనీరింగ్ చేయడం ఇష్టం లేక, డిగ్రీ చేద్దామని చైర్మన్ మహముద్ అలీ దగ్గరికి వెళ్లి ప్రాధేయపడి బ్రతిమాలి, కూతురు తండ్రి కాళ్ళపై పడిన వినలేదన్నారు. అదేవిధంగా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన కొలుకులపల్లి అఖిల ఇంటి దగ్గరికి వెళ్లి, తనకు తండ్రి లేడు, ఆమెను కూడా అదే విధంగా కారులో తన దగ్గరికి టీం ఆస్మా, టీం పోయి ఆమెను కూడా అదే విధంగా మోటివేషన్ చేసి, మాయ మాటలు రకరకాలుగా చెప్పి, సర్టిఫికెట్లు తీసుకున్నారన్నారు. గత రెండు మూడు రోజులుగా సర్టిఫికెట్ ఇవ్వమని చైర్మన్ మహముద్ అలీని అడిగినా, ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్న విషయాన్ని అదనపు జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, టూ టౌన్ సిఐకి, ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు, డిపార్ట్మెంట్ వారు వీరికి సహకరించి, దళిత విద్యార్థినులకు న్యాయం జరిగేలా చూడాలని, అదేవిధంగా మీనా కాలేజీ యజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో దళిత ఐక్య సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడతామన్నారు, సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, బోప్పని నగేష్, మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తాళ్లపల్లి సురేష్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, లావురి రవీందర్ నాయక్, ఎల్హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు, ఇస్లావత్ సైదానాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదెగొని మహేష్ గౌడ్, యువజన నాయకులు పట్టేటి రమేష్ పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలి

**బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది తిరపయ్య**



**కోదాడ టౌన్, జూలై 6 (ప్రజా జ్యోతి ):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి, దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పంది తిరపయ్య అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతవానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంధం పాండు, సైదాబాబు, గంధం రామకృష్ణ, కర్ల కాంతారావు, శ్రీనివాసరావు, బుచ్చారావు, బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

# పాలక వీడు ఎస్ ఐ గా ఆర్. కోటేష్ బాధ్యతలు



**పాలక వీడు, జులై 6(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన లక్ష్మి నర్సయ్య బదిలీ పై భువనగిరి వెళ్ళగా, నేరేడుకొమ్మ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉన్న ఆర్. కోటేష్ బదిలీ పై పాలక వీడు మండలం ఎస్ ఐ ఆదివారం బాధ్యతలు స్వీకరించటం జరిగింది. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, జులై 06 (ప్రజాజ్యోతి)** మాజీ ఉప ప్రధాని సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల హక్కులకై నిరంతరం కృషి చేసిన మహనీయులు డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘము ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు పోతగళ్ల దానయ్య, గౌరవ అధ్యక్షులు పెద్దల యాదయ్య, యువజన సంఘము అధ్యక్షులు పోతగళ్ల సతీష్, మాదిగ మహాజన సంఘము అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, కొమ్ము లక్ష్మణ్, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘము మాజీ అధ్యక్షులు జోగు బాలెందర్, చెర్కు నరేష్, మూటపురం నవీన్, కొమ్ము సంతోష్, యువజన సంఘము కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డిసుశీలమ్మ ఫౌండేషన్





పేద విద్యార్థులకు అండదండ

ప్రవేట్ స్కూలు వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ బడులను కాపాడడం కొరకే నేనున్నానంటూ

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమం

**మునుగోడు: జూలై, 6, (ప్రజా జ్యోతి) న్యూస్....** మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర తెలంగాణ రాష్ట్రంలో నే ఏ ఎమ్మె చెయ్యని విధంగా 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం,నగదు బహుమతి, ప్రతిభ పురస్కారాల ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో మొదటి స్థానం సాధించిన వారికి 15000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 10000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన వారికి 7500 రూపాయలు నగదు బహుమతి ఇచ్చి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలల కు చెందిన 189 విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి, ప్రతిభ పురస్కారంతోపాటు నగదు బహుమతి ని అందజేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి( కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్) ప్రభుత్వ స్కూళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టాం అని ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రోత్సాహం కలిగిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారు అన్నారు ప్రవేట్ స్కూల్ లలో చదివే విద్యార్థులు కూడా ప్రోత్సాహం కలుగుతుందని మిగతా విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి దయకంగా ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని మాట్లాడారు మునుగోడు నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముందుకు వెళ్తానని దానికి మీ అందరి సహాయ సహకారాలు తో అది సాధ్యమవుతుందని చెప్పారు కా నీ దీన్ని బట్టి చెప్పొచు గవర్నమెంట్ స్కూల్స్ కెపాసిట్ ఎంతుందో అని తెలుస్తుంది అన్నారు ఈ క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పైన ఎన్నో సమీక్షలు చేశాం కానీ ఇదే మంచి కార్యక్రమం మన సంపాదించుకున్న ధనం పోతుంది, కానీ మనం చదివిన జ్ఞానం ఎటు పోదు చదువుకున్న వ్యక్తి పదిమందికి సహాయం గా ఉంటాడు చదువు లేకపోవడం వల్లనే అజ్ఞానంతో సమస్యల వలయంలో చిక్కుకుని పోతున్నారు మద్యానికి బానిస అవుతున్నారు పేదలు కాయ కష్టం చేసుకుంటూ తమ సంపాదనలో 75 పిల్లల చదువుకే ఖర్చు చేస్తున్నారు.. ప్రైవేటు పాఠశాలల్లో చదివించడం ఒక స్టేటస్ లాగా భావిస్తున్నారు.. ఆలోచన నుండి బయటపడేయడానికి ఈ కార్యక్రమం పేదల చదువుకు గత ప్రభుత్వం చేసిన దానికంటే ఎక్కువగానే ఖర్చుచేసి ప్రభుత్వం ముందుకు వెళుతుంది దాంట్లో భాగంగానే నియోజకవర్గంలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ప్రభుత్వ విద్య బలోపేతంపై దానిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ఇప్పటికే చాలా సమీక్షలు చేశాం నియోజకవర్గ వ్యాప్తంగా 330 ప్రభుత్వ పాఠశాలలున్నాయి వాటిలో 9500 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు మేమంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాళ్ళమే.. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నాం సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్లంతా కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాళ్లే.. కొన్నేండ్లు గా పరిపాలించిన ప్రభుత్వాలు విద్య పైన ఎక్కువ నిధులు కేటాయించలేదు బడి అంటే గుడితో సమానం పాఠశాలకు పంపించామని తమ బాధ్యత అయిపోయిందని పేరెంట్స్ అనుకోవద్దు ఉపాధ్యాయులు 50 బాధ్యత తీసుకుంటే మిగతా 50 శాతం పేరెంట్స్ బాధ్యత తీసుకోవాలి పిల్లలతో మాట్లాడడానికి పేరెంట్స్ సమయాన్ని కేటాయించాలి అప్పుడే మెరుగైన సమాజాన్ని నిర్మించిన వాళ్లమైతాం సోషల్ మీడియా వచ్చాక ఆన్లైన్ గేమ్ లకు బానిసలుగా మారి పిల్లలు చెడు వైపు వెళ్తున్నారు.. మారిన ప్రపంచంలో పేరెంట్స్ పిల్లల్ని ఒక కంట కనిపెడుతూ ఉండాలి ఉదయం నుండి రాత్రి వరకు పిల్లలు ఎక్కడ తిరుగుతున్నారని గమనిస్తూ ఉండాలి స్నేహితుల పట్ల, బంధువుల పట్ల,సమాజం పట్ల ఏవిధంగా ఉండాలని నేర్పించాల్సింది తల్లిదండ్రులే.. ప్రభుత్వ బడి అంటేనే ఎవరు పంపివ్వము అంటున్నారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయడానికి 100 నేను మీకు సపోర్ట్ చేస్తా.. ప్రభుత్వ బడులలో సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మీది నియోజకవర్గ వ్యాప్తంగా 43 ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించాము.. ఈ 43 పాఠశాలల్లో 20వేల మంది విద్యార్థులు తగ్గకుండా చదివే లాగా మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాం... నేను, ఉపాధ్యాయులందరూ తల్లిదండ్రులందరం కష్టపడి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలి ఈ కార్యక్రమం ఇప్పటితో ఆగిపోదు ప్రతి సంవత్సరం నిర్వహిస్తాము... మేము 9 మంది సంతానం మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని పెంచింది... ఊరందరూ లేవక ముందే మా అమ్మ లేచేది, అందరూ పడుకున్న తర్వాత మా అమ్మ పడుకునేది.. మా అమ్మ కష్టాన్ని కల్లారా చూసిన నేను మా అమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను... మీ పిల్లల భవిష్యత్తు కోసం ఏ సలహా ఇచ్చిన నేను స్వీకరిస్తాను ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగించే విధంగా ముందుకు వెళ్దాం. లిపదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు మొదటి స్థానం వచ్చినవారికి 15000, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 10000, తృతీయ స్థానం వచ్చిన వారికి 7500 వేల రూపాయలు ఇస్తున్నాం లిలేచింది నిద్ర లేచింది మహిళా లోకం దద్దరిల్లింది పురుష ప్రపంచం అంటూ పాట పాడిన రాజ్ గోపాల్ రెడ్డి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు మీకు అండగా ఉంటుంది విద్యార్థులకు సహకారం అందించడానికి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందినగదు బహుమతితో పాటు ప్రతిభా పురస్కారాలు అందజేసిన స్కూళ్ల మరియు విద్యార్థుల వివరాలు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 పాఠశాలలు 189 మంది విద్యార్థులు మునుగోడు మండలం 8 పాఠశాలలు... 24 మంది విద్యార్థులు చండూరు మండలం 7 పాఠశాలలు.. 21 మంది విద్యార్థులు నాంపల్లి మండలం 5 పాఠశాలలు 16 మంది విద్యార్థులు మర్రిగూడ మండలం 9 పాఠశాలలు 27 మంది విద్యార్థులు గట్టుపల్ మండలం నాలుగు పాఠశాలలు 13 మంది విద్యార్థులు చౌటుప్పల్ 21 పాఠశాలలు 64 మంది విద్యార్థులు నారాయణపూర్ 8 పాఠశాలలు 24 మంది విద్యార్థులు

## పెండింగ్ ప్రాజెక్టులపై కాంగ్రెస్ కు పట్టింపు లేదు

సాగునీటి ప్రాజెక్టుల కోసం సిపిఐఎం ఉద్యమాలు

చౌటుప్పల్ నారాయణపూర్ మండలాలకు లిఫ్ట్ ద్వారానే సాగునీరు

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్

సంస్థాన్ నారాయణపురం,



**జూలై 06, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని సిపిఐఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శించారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలలో సాగునీటి కోసం చేపట్టిన ఎస్ఎల్బీసీ, డిండి, ఎదుల్ల రిజర్వాయర్, చర్లగూడెం, పాలమూరు రంగారెడ్డి, బస్వాపురం, గంధ మల్ల వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్లో ఏర్పాటుచేసిన సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ విలేకరులతో మాట్లాడుతూ సిపిఐఎం పార్టీ సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ఉద్యమాలను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. చౌటుప్పల్ సంస్థ నారాయణపురం మండలాలకు సాగునీరు అందాలంటే చర్లగూడెం ప్రాజెక్టు నుంచి రాచకొండ లెఫ్ట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ లిఫ్ట్ కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఎదుల్ల రిజర్వాయర్ కు 18 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. వెంటనే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని జహంగీర్ డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై సిపిఎం పార్టీ త్వరలోనే పోరాటాలను చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస చారి, సీనియర్ నాయకులు దోనూరు నర్సిరెడ్డి, సురుకంటి శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో తొలి ఏకాదశి పూజలు



**సూర్యాపేట రూరల్, జూలై 06 (ప్రజాజ్యోతి):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని సందర్భంగా పిల్లలమర్రి ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వశుభాలు కలుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. శ్రీ మహాదేవ నామమేశ్వర స్వామి ఆలయంలో శత కలశార్చన అభిషేకం, శ్రీ ఎఱకేశ్వర స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం అనంతరం తామర పువ్వులతోని ప్రత్యేక అలంకరణ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం లో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం కదం తొక్కాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు.....




**మోతె జూలై 6 ( ప్రజా జ్యోతి ):** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మరతత్వ బిజెపి నాయకత్వంలో ని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పోరేట్ అనుకూల, మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు అన్నారు. ఆదివారం మోతే కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్ లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సంఘాల మండల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లను తీసుకొచ్చిందన్నారు. కార్మిక వర్గం అనేక పోరాటాల ఫలితంగా లేబర్ కోడ్ లు అమలుకు ఆలస్యం అయినా ప్రస్తుతం వాటిని అమలు చేసి కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2025 బి26 బడ్జెట్ లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు. సామాన్యులపై బారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడుదారులకు ఐదు వేల కోట్లు రాయితీ ప్రకటించింది అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోలేదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఢిల్లీలో రైతులు పోరాటం చేసిన సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన మారుతున్నప్పటికీ వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12,000 నేటికీ అమలు కాలేదు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరిచి 16 రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ అందించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంపై ఆంక్షలు విధిస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహిస్తున్నారని అన్నారు. ట్రంపు చర్యల మూలంగా భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ఆంక్షలు కు భారత్ తలొగటం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల నాయకులు కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ మండల సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి కృష్ణ, ఒగ్గు సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, మండల ఉపాధ్యక్షులు అయితబోయిన పరశురాములు, రైతు సంఘం మండల నాయకులు కక్కిరేణి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చర్లపల్లి మల్లయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు చెరుకు శ్రీను, సల్వోజు ఉపేంద్ర చారి, గిరిజన సంఘం మండల నాయకులు బానోతు లచ్చిరాం నాయక్, బానోతు వెంకన్న నాయక్, ఐద్వా మండల నాయకురాలు రెడ్డి మల్ల ఇందిర, జిఎంపిఎస్ మండల అధ్యక్షులు మేకల ఉపేందర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు గురుజాల గురువయ్య, దోసపాటి సైదులు, గురజాల స్కైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభను అడ్డుకుంటాం

శ్రీకాంత్ గౌడ్



**నాగారం జూలై 6 ప్రజా జ్యోతి.** జూలై 14 న తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి లో జరిగే సి ఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ అడ్డుకుంటామని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు .ఆదివారము నాగారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తాటి చెట్ల పైనుండి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన 5లక్షల ఎక్స్గ్రేషియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఒక నెల రోజుల్లో పెండింగ్ గౌడ కులస్తుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా 5 లక్షల ఎక్స్గ్రేషియా అందించకపోతే రేషన్ కార్డుల పంపిణీ సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మొగలగాని అనిల్ నాగారం మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతుల సత్తయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పులుసు హుస్సేన్ గౌడ్, పులుసు శివగౌడ్, జలగం సాయి గౌడ్, అనంతుల సోమేష్ గౌడ్, జక్కి అనిల్ గౌడ్, లింగాల మహేష్ గౌడ్, నాతి లక్ష్మయ్యగౌడ్ మరియు మండల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జియో బి పి పెట్రోలియం ఫౌండేషన్ డే వేడుకలు

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 06(ప్రజాజ్యోతి)** :వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ దురాజ్ పల్లి సమీపంలోని జియో బిపి పెట్రోల్ బంక్ లో ఆపరేటర్ ధరావత్ నిఖిల్ ఆధ్వర్యంలో జరిగిన జియో బిపి పెట్రోలియం ఐదవ ఫౌండేషన్ డే వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు క్వాలిటీ,క్వాంటిటీతో కూడిన పెట్రోల్,డీజిల్ ను అందించాలన్నారు.అనంతరం ధరావత్ నిఖిల్ మాట్లాడుతూ జియో బిపి పెట్రోలియం కంపెనీ యాక్టివ్ టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు తెలిపారు.దీనివల్ల వాహనాల ఇంజన్ రక్షణతో పాటు మెరుగైన మైలేజ్ లభిస్తుందన్నారు. అంతకు ముందు సిబ్బందితో కలిసి బంక్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, కంపెనీ ఏరియా మేనేజర్ సాయి సుధీర్, ధరావత్ రమేష్, విజయ, అఖిల్,మంగ్తా నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీతో మునగ తోట రైతులకు జీవనోపాధి



**నాంపల్లి, జులై ,06(ప్రజా జ్యోతి):** మండలంలోని రేఖ్య తండా లో ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ రికార్డులు, బిల్డింగ్ నిర్మాణం పనులను ఆదివారం నేషనల్ లెవెల్ టీం సభ్యులు సలీం కుమార్, సలీం మోహన్ క్షేత్రస్థాయిలో పరిశీలించినారు. అనంతరం పెన్షన్ దారులతో మాట్లాడి పెన్షన్ ఏ విధంగా అందుతుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోటల పెంపకం, నర్సరీలో మునగ తోట పనులను పరిశీలించినారు. మునగ తోట కుటుంబం మొత్తం జీవన ఉపాధి మెరుగుపడుతుందన్నారు. హైదరాబాద్ దగ్గర సమీపంలో ఉన్నందున మార్కెటింగ్ కూడా బాగుంటుంది. ఇది రైతులకు జీవనోపాధిగా ఉంటుందన్నారు. అదేవిదంగా సోమవారం రాజ్య నాయక్ తండా గ్రామంలో పనులను పరిశీలిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నవీన్ కుమార్, ఎంపీడీవో పీవీఎస్ రామకృష్ణ శర్మ, ఎంపిఓ ఝాన్సీ, ఏపీఓ గుంటుక వెంకటేశం, ఏపిఎం వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మంజుల, మండల, గ్రామ స్థాయి అధికారులు, స్థానిక మాజీ సర్పంచ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 4లేబర్ కోడ్ లు రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలి

ఏ ఐ టి యు సి వాల్ పోస్టర్ల రిలీజ్




**మిర్యాలగూడ, జులై 06,(ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా జులై 9న జరిగే సార్రిత్రక సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్ లు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలన్నీ సార్వత్రిక సమ్మెకు పిలుపు ను ఇవ్వడం జరిగింద న్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా దేశంలోని కార్మికులు అన్ని వర్గాల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఆందోళనకరమైన పరిస్థితులపై ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులు ఆందోళన వ్యక్తం చేసినారన్నారు. కేంద్ర లో మూడవసారి అధికారానికి వచ్చి ఎన్డీఏ ప్రభుత్వం అధిక శాతం శ్రామిక ప్రజల జీవితాలు వారి జీవనోపాధిపై దాడి చేసింది కార్పొరేటు బానిస విధానం అమలు చేయడానికి దారుణంగా ప్రయత్నిస్తూ పేదరికం ఆకలి మరియు పోషక ఆహారం లోపం మరియు నిరుద్యోగం ఆకాశాన్ని అంటుతున్న ధరలను పెంచి కార్పొరేట్ మరియు పెద్ద వ్యాపార సంస్థలు లాభాలను పొందేలా అన్ని కాలాలలోనూ గరిష్ట స్థాయికి పెంచుకుంటూ పోతుందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడలు అమలు చేయడంలో తీవ్రంగా చురుగ్గా వివరిస్తూ శ్రామిక ప్రజలపై బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వారన్నారు కేంద్ర కార్మిక సంఘాలు సమాఖ్యలు పని గంటలు కనీస వేతనాలు సామాజిక భద్రత పని పరిస్థితులకు సంబంధించిన కార్మికులు అన్ని ప్రాథమిక హక్కులను తీవ్రమైన సవాలుగా పరిగణిస్తున్నాయి యూనియన్ గుర్తింపు సామూహిక భేరసారాలు ఆందోళనలు మరియు పోరాటాలు సమ్మెహక్కులతో సహా నిరసన చేసి ఏ విధమైన సామాజిక అభిప్రాయ వ్యక్తీకరణ సంబంధించిన అన్ని హక్కులను లాక్కోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా గత పది సంవత్సరాల కాలంలో కార్మిక కోడ్ లను రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని కార్మికుల ప్రయోజనాలను చట్టాలను కాపాడాలని 27 సార్లు దేశ వ్యాప్తంగా సార్వత్రిక.సమ్మెలు చేసినా కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదని వారన్నారు ఇప్పటికైనా పునరాలోచన చేసి నాలుగు లేబర్ కోడలు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో పాల్గొన్నవారు. లైట్ మోటార్స్ వెహికల్స్ యూనియన్ కార్యదర్శి ఎండి అస్గర్ శ్రీనివాసరాజు వెంకన్న శివ చక్రి పెద్ద శివ రఫీ గోపా తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టులో ఎదురుచూపులు.. సాగుకు సిద్ధమైన రైతాంగం..!





**నాగార్జునసాగర్, జూలై 06 (ప్రజాజ్యోతి)** :నాగార్జునసాగర్ ఆయకట్టులో రైతాంగం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. వానాకాలం పంటల సాగుకు రైతాంగం సిద్ధమయ్యారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాజెక్టులన్ని నిండుకుండలా.. మారాయి. సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. 885 అడుగుల నీటి సామర్థ్యంకు గాను ప్రస్తుతం 879.30 అడుగులకు నీరుచేరింది. ఇది ఇలా ఉంటే శ్రీశైలం ప్రాజెక్టుకు లక్ష 76 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువన ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయిలో నిండడంతో మరికొద్ది రోజులపాటు శ్రీశైలం కు వరద నీరు కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67వేల 740 వేల క్యూసెక్కుల దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590అడుగులు 312.0450 టీఎంసీలులకు గాను ప్రస్తుతం నీటి మట్టం 527 అడుగులు162.3490టిఎంసిలు నీరు నిల్వ ఉన్నది. కానీ శ్రీశైలం పూర్తిస్థాయిలో నిండుతుందని ఆశలు సాగర్ ఆయకట్టు రైతాంగంలో ఆశలు రోజు రోజుకు పెరుగున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నిండితే సాగర్ జలాశయానికి నీరు వస్తుందని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లా రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.గత ఏడాది కూడా సాగర్ ఆయకట్టు ప్రాంతంలో సాగుకు నీటిని విడుదల చేశారు..ఈ ఏడాది కూడా సాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎడమ కాలువలకు త్వరలోనే నీటిని విడుదల చేస్తారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో ప్రస్తుతం సాగర్ జలాశయంపై ఉన్న ప్రాజెక్టులు అన్ని ననీరు లేకపోయినప్పటికీ సాగునీరు విడుదలవుతుందని ఆశతో వరి నార్లు సిద్ధం చేసుకుని ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా ఆల్మట్టికి కొనసాగుతున్న ఇన్ కర్ణాటకలోని ఆల్మట్టి డ్యాంకు ఇన్ ఫ్లో కొనసాగుతుంది. లక్షాక్యూసెక్కుల పైగా వరద నీరు ఆల్మట్టి డ్యాంకు చేరుతుండగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదేవిధంగా మరికొద్ది రోజులపాటు ఆల్మట్టికి వరద నీరు చేరితే తమ ఆశలు పదిలంగా ఉంటాయని సాగర్ ఆయకట్టు రైతులు ఆశలు చిగురిస్తున్నాయి.

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గా అలకుంట్ల బాలకృష్ణ




నాగారం జూలై 6 ప్రజా జ్యోతి. సూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుగా ఆలకుంట్ల బాలకృష్ణని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయం లో నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి కి మాజీ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రెడ్డి కి ఎమ్మెల్యే మందుల సామెల్ కి ఉత్తం పద్మావతి కి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ . డిసిసి చెవిటి వెంకన్న యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ అనుబంధ ఉన్నటువంటి యూనియన్ల సంఘటిత అసంఘటిత కార్మికుల న్యాయమైన హక్కుల కొరకు ఐఎన్టీయూసీ ద్వారా పోరాటం చేస్తూ వారి డిమాండ్లను సాధించుకోవడానికి కృషి చేస్తానని అన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**కోదాడ టౌన్, జూలై 6 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలని కోదాడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసినమహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, కర్ల సుందర్ బాబు, సంగిశెట్టి గోపాల్, సంపేట ఉపేంద్ర గౌడ్, మాదాల ఉపేంద్ర యాదవ్ తదితరు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి :** ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడిందని వెల్లడించారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో యువ నాయకుడు ఏరువ సాయిప్రసాద్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ. 15వేలు ఇస్తామని, ఆసరా పింఛన్లు రూ. 4వేలు , కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. మహిళలకు రూ. 2,500ఇస్తామని, ధాన్యంపై క్వింటాలుకు బోనస్ రూ. 500ఇస్తామని ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి అర్హులకు అందకుండ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయంలో నియోజకవర్గంలో 3,250 డబుల్ బెడ్ రూమ్స్ కట్టించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ , పార్టీ మండల అధ్యక్షులు కే.మాణిక్యం, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నాయకులు మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ :** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్ మంత్రి నివాసం నుండి ఉదయం 8:00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 10:30 గంటలకు మన్ననూర్ మృగవాణీ గెస్ట్ హౌస్ కు చేరుకుంటారని, అక్కడే స్థానిక రెవిన్యూ అంశాలపై అధికారులతో చర్చిస్తారు. అనంతరం అమ్రాబాద్ పిడబ్ల్యు బీటీ రోడ్డు కు శంకుస్థాపన పనులు, గిరిజన భవనం కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన పనులను భూమి పూజ చేస్తారు. తదనంతరం చెంచు ఆదివాసిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. మంత్రి పర్యటన కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**నాగర్ కర్నూల్ :** పెంపుడు జంతువులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు జంతువులకు టీకా శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి.సంతోష్ మాట్లాడుతూ జంతువుల ద్వార మనుషులకు వ్యాపించే వ్యాధులపై అప్రమత్త అవసరమని అన్నారు.జూనోసిస్ వ్యాధుల నివారణకు,మన ఆరోగ్య రక్షణకు నివారణ కీలకమని పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే భయంకర వ్యాధులు సోకకుండా ఉండేందుకు జంతువుల యజమానులు వాటికి టీకాలు వేయించాలని,జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించటమే జూనోసిస్-డే ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 6న, జరుపుకుంటామని ఈ జూనోసిస్ వ్యాధి పట్ల జంతు యజమానులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ద్వారానే వివిధ కార్యక్రమాలను,అవగాహనా సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.జంతు ప్రేమికులకు తమ పెంపుడుజంతువులపై అమితప్రేమ ఉంటుందని కుటుంబసభ్యుల తరహాలోనే పెంపుడు జంతువు పట్ల భిమానం పెంచుకుని పెంపుడు జంతువులకు చిన్నపాటి హాని జరిగినా విలవిలలాడి డిపోతారని ఆ జంతువుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అవి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయని జంతు ప్రేమికులు ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గమనించాలని,జూనోసిస్ వ్యాధులు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులని వీటిలో రేబిస్,బర్డ్ ఫ్లూ,స్వైన్ ఫ్లూ ఉన్నాయని, జంతువుల పట్ల జాగ్రత్తగా ఉండటం,పరిశుభ్రత పాటించడం,టీకాలు వేయించడంతో జూనోసిస్ వ్యాధులను నివారించుకొని తమ రోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,జూనోసిస్ వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలని,జిల్లా యంత్రాంగం వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటుందని కుక్కలద్వారా వ్యాప్తిచెందే అతిభయంకర వ్యాధి రేబీస్ అని,యాంటీ రేబీస్ టీకాను కోర్సు ప్రకారం కుక్కలకు వేయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం రేబీస్ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా పెంపుడు జంతువుల యజమానులకు, పశు వైద్య అధికారులకు కూడా ఈ సందర్భంగా టీకాలు వేశారు.అనంతరం పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కను నాటారు.కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్. బి.జ్ఞాన శేఖర్,వైద్య ఆరోగ్యశాఖ ఇమినైజేషన్ అధికారి రవి నాయక్,పశుసంవర్ధక,వైద్య ఆరోగ్య శాఖల అధికారులు,సిబ్బంది జంతువుల యజమానులు, పాల్గొన్నారు.


## సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో 41కి చేరిన మృతులు..

### ఇంకా దొరకని 9 మంది ఆచూకీ

సంగారెడ్డి: పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో మరొకరు చనిపోయారు. పటాన్‌చెరు ధృవ దవాఖానలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే కార్మికుడు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య 41కి చేరింది. ఈ ఘటనలో మరో తొమ్మిది మంది ఆచూకీ తెలియాల్సి ఉన్నది. పేలుడు ధాటికి కార్మికుల శరీర భాగాలు ఛిద్రమవై పరిశ్రమలోని యంత్రాలకు అతుక్కుపోయాయి. దీంతో తమవారి ఆచూకీ కోసం కార్మికుల కుటుంబ సభ్యులు సిగాచీ ఇండస్ట్రీస్ వద్ద పడిగాలు గాస్తున్నారు. ప్రమాదం సంభవించి ఏడు రోజులైనా కార్మికులను గుర్తించడంలో ఎలాంటి పురోగతి లేదంటూ కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. ప్రమాద స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కాగా, సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి ధృవ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 9 మందిలో ఇప్పటికే ముగ్గురు మృతిచెందారు. మిగిలిన ఆరుగురిలో ముగ్గురు 40 నుంచి 80 శాతానికిపైగా కాలిన గాయాలతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అయితే శుక్రవారం భీం రావు అనే కార్మికుడు మృతిచెందగా, శనివారం మరో కార్మికుడు మున్‌మున్ చౌదరి చనిపోయారు. తాజాగా మరో కార్మికుడు మరణించడంతో మరణాల సంఖ్య 41కి పెరిగింది.

## అసంపూర్తిగా రోడ్డును వదిలేసిన కాంట్రాక్టర్





**మునగాల జూలై 06 (ప్రజా జ్యోతి):** మునగాల మండల కేంద్రం నుండి గణపవరం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర 10 కోట్ల రూపాయలతో మొదలుపెట్టిన రోడ్డు మధ్యలోనే ఆపివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గణపవరం గ్రామం దగ్గర బ్రిడ్జికి ఇరువైపులా కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేయడంతో అటువైపుగా వెళ్లే బాటసారులు కంకర రోడ్డు పై నుండి వెళ్లడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ దగ్గర వదిలేయడంతో వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి చెరువు మాదిరి మారడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆ నీటిలో నుండి పాఠశాలకు పోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డును పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కోరుతున్నారు. కంకర పై నుండి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంది: నందిగామ సైదులు బ్రిడ్జ్ కి ఇరువైపులా కంకర పోసి వదిలేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి రోడ్డుని కంప్లీట్ చేయాలి. నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు :డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ మునగాల మండల కేంద్రం నుండి ప్రారంభించిన రోడ్డు ఇప్పటివరకు పూర్తి చేయకుండా మభ్యపెడుతున్న కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోని అధికారులు. వెంటనే స్పందించి రోడ్డును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. త్వరలోనే పూర్తి చేస్తాం: ఆర్ అండ్ బి ఏ ఈ సత్యనారాయణ అసంపూర్తిగా ఉన్న రోడ్డును త్వరలోనే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం, ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరలోనే పనులు పూర్తి చేసేలా చూస్తాం.